


# క్రయధనము

<u>*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*</u>

ఏదైనా కొనడానికి వాడే ధనమే క్రయధనము.

1. **యెహోవా కొరకు క్రయ ధనము:**

**Exodus(నిర్గమకాండము) 30:12** **వారు లెక్కింప బడు వేళకు ప్రతివాడు యెహోవాకు తన ప్రాణపరిక్రయ ధనము నిచ్చుకొనవలెను.** ఆలాగు చేసినయెడల నీవు వారిని లెక్కించునప్పుడు వారిలో ఏ తెగులును పుట్టదు.

2. **విడిపించుకొనుటకు క్రయ ధనము:**

**లేవి 25:48-51** **తన్ను అమ్ము కొనిన తరువాత వానికి విడుదల కావచ్చును. వాని సహోదరులలో ఒకడు వానిని విడిపింపవచ్చును.** వాని పినతండ్రియే గాని పినతండ్రి కుమారుడే గాని వాని వంశములో వాని రక్తసంబంధియే గాని వాని విడిపింపవచ్చును. కావలసిన క్రయధనము వానికి దొరికిన యెడల తన్ను తాను విడిపించుకొనవచ్చును. అప్పుడు వాడు అమ్మబడిన సంవత్సరము మొదలుకొని సునాద సంవత్సరము వరకు తన్ను కొనిన వానితో లెక్క చూచుకొనవలెను. వాని క్రయధనము ఆ సంవత్సరముల లెక్క చొప్పున ఉండవలెను. తాను జీతగాడై యుండిన దినముల కొలది ఆ క్రయధనమును తగ్గింపవలెను. **ఇంక అనేక సంవత్సరములు మిగిలి యుండిన యెడల వాటిని బట్టి తన్ను అమ్మిన సొమ్ములో తన విమోచన క్రయధనమును మరల ఇయ్యవలెను.**

3. **క్రయధనమును కుమ్మరికి పారవేయుట:**

**Zechariah(జెకర్యా) 11:13** **యెహోవా యెంతో అబ్బురముగా వారు నా కేర్పరచిన క్రయధనమును కుమ్మరికి పారవేయుమని** నాకు ఆజ్ఞ ఇయ్యగా నేను ఆ ముప్పది తులముల వెండిని తీసికొని యెహోవా మందిరములో కుమ్మరికి పారవేసితిని.

**Matthew(మత్తయి సువార్త) 27:9,10** అప్పుడు విలువ కట్టబడిన వాని, **అనగా ఇశ్రాయేలీయులలో కొందరు విలువ కట్టిన వాని క్రయధనమైన ముప్పది** వెండి నాణములు తీసికొని ప్రభువు నాకు నియమించిన ప్రకారము వాటిని కుమ్మరి వాని పొలమునకిచ్చిరి అని ప్రవక్తయైన యిర్మీయా ద్వారా చెప్పబడిన మాట నెరవేరెను.




4. **యేసు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను:**

   **Matthew(మత్తయి సువార్త) 20:28** ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని, పరిచారము చేయుటకును **అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను.**

5. **క్రీస్తు అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను:**

   **1 Timothy(మొదటి తిమోతికి) 2:6** **ఈయన(క్రీస్తు) అందరి కొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను.** దీనిని గూర్చిన సాక్ష్యము యుక్త కాలముల యందు ఇయ్యబడును.

6. **క్రయధనము నియ్యక దానిని అనుభవించిన యెడల గోధుమలకు ప్రతిగా ముళ్లును యవలకు ప్రతిగా కలుపును మొలచును:**

   **యోబు 31:39 క్రయధనము ఇయ్యక దాని ననుభవించినయెడలను దాని యజమానులకు ప్రాణహాని కలుగజేసిన యెడలను గోధుమలకు ప్రతిగా ముళ్లును యవలకు ప్రతిగా కలుపును మొలచును గాక.**

7. **మరి యేసు క్రయధనము తీసుకొనకయే నిన్ను విడిపించాడు:**

   **యెషయా 45:13 నీతిని బట్టి కోరెషును రేపితిని అతని మార్గములన్నియు సరాళము చేసెదను అతడు నా పట్టణమును కట్టించును క్రయధనము తీసికొనకయు లంచము పుచ్చుకొనకయు నేను వెలి వేసిన వారిని అతడు విడిపించును.**